

# హైదరాబాద్ వార్త

**76 యేండ్ల స్వతంత్ర దేశంలో 125 అడుగుల రాజ్యాంగ నిర్మాత**



సచివాలయంలో ముస్తాబవుతున్న అంబేద్కర్ విగ్రహం

## అంబేద్కర్‌కు తుది మెరుగులు

హైదరాబాద్, మార్చి 26 ప్రభాతవార్త : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ పనులు తుది దశకు చేరుకున్నాయి. తెలంగాణ రాష్ట్ర సచివాలయం పక్కన 125 అడుగుల విగ్రహాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే విగ్రహం పాదాల నుంచి తల వరకు పనులు పూర్తయ్యాయి. ప్రస్తుతం కుడి చెయ్యి అమరుస్తున్నారు. విగ్రహం కింది అంతస్తులో ఏర్పాటు చేయదల్చిన అంబేద్కర్ జీవిత చరిత్ర మ్యూజియం, యాంప్ థియేటర్ పనులు, విగ్రహానికి చేరుకునే మెట్ల మార్గం, లోపలి రోడ్లు, ఎలక్ట్రిసిటీ, వాటర్, శానిటరీ పనులు ఇంకా పూర్తికాలేదు. ఈ క్రతువు పూర్తయితే విగ్రహం ఆఖరు దశకు చేరినట్లే. ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి రోజున విగ్రహావిష్కరణ ఉంటుందని ఇప్పటికే ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించారు. ఒకవైపు సచివాలయం.. మరో వైపు భారీ అంబేద్కర్ విగ్రహం.. ఇంకోవైపు అమరుల స్మారక స్తూపం.. ఈ మూడింటితో నెక్లెస్ రోడ్డు పరిసరాలు సరికొత్త అందాలను సంతరించుకుంటున్నాయి.

## పాల పాకెట్ కోసం వెళ్లిన యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 26 ప్రభాతవార్త : పాల ప్యాకెట్ కోసం వెళ్లిన ఓ యువకుడిని ట్రాలీ ఢీకొట్టడంతో ప్రమాద స్థలంలోనే మృతి చెందిన సంఘటన ఆదివారం రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సబ్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ కలీల్ పాషా కథనం ప్రకారం.. కాలీమాత మందిరం, దర్గా ఖలీజా ఖాన్ బస్తీకి చెంది ఇటికాల అశోక్ (31)కు సంవత్సరం క్రితం వివాహం జరిగింది. అశోక్ ధోబీ వృత్తి చేస్తూ జీవనాన్ని గడుపుతున్నాడు. కాగా ఆదివారం ఏడు గంటల సమయంలో అశోక్ యాక్టివ్ హోండాపై ఇంటి నుంచి బయలు దేరి పాల ప్యాకెట్ కోసం వెళ్లాడు. ఎక్సైజ్ అకాడమీ ప్రాంతం రహదారిలో అశోక్ ద్విచక్ర వాహనం మీద వెళ్తున్న సమయంలో ఎదురుగా వచ్చిన ట్రాలీ (టిఎస్07యుఎల్ 7717) ఢీ కొట్టింది. తలకు హెల్మెట్ ధరించక పోవటంతో ఈ సంఘటనలో తీవ్ర గాయాల పాలైన అశోక్ సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని అశోక్ మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికీ తరలించారు. పోస్టుమారం అనంతరం మృత దేహాన్ని అశోక్ కుటుంబ సభ్యులకు పోలీసులు అప్పగించారు. ప్రమాదానికి కారకుడైన ట్రాలీ డ్రైవర్‌ను పోలీసులు అదుపు లోకీ తీసుకున్నారు. రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు

**డిప్యూటి స్పీకర్ పద్మారావు**



లబ్దిదారులకు చెక్కులను అందజేస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి, డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్

తార్నాక, మార్చి 26 ప్రభాతవార్త: సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రజలకు అందేవిదంగా చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. తార్నాక డివిజన్ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో కళ్యాణ లక్ష్మి చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పద్మారావుగౌడ్, ఆదివారం డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డి, రామేశ్వర్ గౌడ్ అధికారులు, నేతలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ లబ్దిదారులకు వారు అందజేశారు. ఈ సందర్భంగా పద్మారావుగౌడ్ మాట్లాడుతూ నియోజక వర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. కళ్యాణలక్ష్మి, శాది ముభారక్ వంటి పథకాలల్లో ఎవరకి డబ్బులు చెల్లించాల్సిన అసరం లేదని ఎవరైన డబ్బులు అడిగితే సితాఫల్ మండిలోని తమ క్యాంపు కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సునిల్ ముదిరాజ్, పాలకుర్ల శ్రీనివాస్ గౌడ్, నాగేశ్వర్ రావుగౌడ్, వంజరి వెంకటేష్, గుండెల్లి మధుకర్, ఎర్రనాగు, మధుబాబుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మియాపూర్ సర్వేనంబర్ 100,101లో దురాక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలి

**జనం కోసం అధ్యక్షులు కసిరెడ్డి భాస్కరరెడ్డి**



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కసిరెడ్డి భాస్కరరెడ్డి

శేరిలింగంపల్లి, మార్చి 26 ప్రభాతవార్త : శేరిలింగంపల్లి మండలం మియాపూర్‌గ్రామంలోని సర్వేనంబర్ 100,101 లోని దాదాపు 445 ఎకరాల ప్రభుత్వ భూమిని అక్రమిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జనంకోసం అధ్యక్షులు కసిరెడ్డి భాస్కరరెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కసిరెడ్డి భాస్కరరెడ్డి మాట్లాడుతూ మియాపూర్ గ్రామంలోని సర్వేనంబర్ 100,101లలో దాదాపు 445 ఎకరాల ప్రభుత్వ భూమిని నిషేదిత జాబితాలో చేర్చి రిజిస్ట్రేషన్, స్టాంప్స్ చట్టం సెక్షన్ 22-ఏ ప్రకారం సబ్ రిజిష్టార్ కార్యాలయం నందు ఏలాంటి రిజిస్ట్రేషన్లు జరగకుండా చూడాల్సిందిగా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశించినట్లు ఆయన తెలిపారు. దురాక్రమణకు గురైన స్థలాల వివరాలతో సర్వే రిపోర్టును కోర్టుకు సమర్పించాలని జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్‌కు, రాజేందనగర్ డివిజన్ రెవెన్యూ డివిజన్ అధికారికి, హెచ్ఎండీఏ కమిషనర్‌కు, జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌కు ఆదేశాలు జారీ అయ్యాయని ఆయన తెలిపారు. అదే విధంగా కేసు వివరాలను కోర్టు ముందు ఉంచడానికి దీప్తి శ్రీనగర్ కో-ఆపరేటవ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులకు నోటీసు ఇవ్వవలసిందిగా రిజిస్ట్రీ వారిని ఆదేశించటం జరిగిందని ఆయన తెలిపారు.

# వాహన వేగానికి బ్రేకులు

**వాహన వేగానికి బ్రేకులు**

**వాహనదారులపై ఇంధనపు భారం**

**డ్రైవింగ్ కన్నా వెయిటింగ్ ఎక్కువ**

**ఒక్కో జంక్షన్‌లో మూడు నిమిషాలు**



హైదరాబాద్, మార్చి 26 ప్రభాతవార్త : నగరంలో వాహనదారుడి సగటు వేగం గంటకు కేవలం పది కిలోమీటర్లు మాత్రమే. కొన్ని సందర్భాల్లో అదీ అనుమానమే. ట్రాఫిక్‌లో వాహనాలు నడపడం కన్నా సిగ్నళ్ళ వద్ద వెయిటింగ్ అకారణంలో కిలోమీటర్ల కొద్దీ చుట్టూ తిప్పే యూటర్న్‌లతో ఈ దుస్థితి ఏర్పడుతుంది. భారీ ట్రాఫిక్ జామ్‌లకు తోడు కొత్తగా పుట్టుకొస్తున్న సిగ్నళ్ళు, జంక్షన్‌లను మూసేసి ఏర్పాటు చేస్తున్న యూటర్న్‌లతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. నగరంలో గంటకు సగటున 20 నుంచి 25 కిలోమీటర్లకు వాహన వేగాన్ని పెంచినట్లు ట్రాఫిక్ ఉన్నతాధికారులు చెబుతున్నా వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. సిగ్నల్ ఫ్రీ పేరిట జంక్షన్‌లను మూసేసి యూటర్న్‌లను ఏర్పాటు చేశారు. వీటి వల్ల నగరంలో వాహనాలన్నీ సగటున కిలోమీటర్ ఎక్కువగా తిరుగుతున్నాయని అంచనా. రోజు 50 లక్షలకు పైగా వాహనాలు 50 లక్షల కిలోమీటర్‌లు అధనంగా తిరగాల్సి వస్తుంది. చిన్నా పెద్ద వాహనాలను కలిపి సగటున కిలోమీటర్‌కు రూ.5 ఖర్చు అని భావించినా, రూ.25 కోట్ల ఇంధనం యూటర్న్‌ల కారణంగా వృధా అవుతుందని వాహనదారులు అంచనా వేస్తున్నారు. ప్రమాదాల పేరు చెప్పి తీసుకుంటున్న నిర్ణయాల కారణంగా ఎంత నష్టం వాటిల్లుతోంది వంటి గణాంకాలపై ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు. సిబ్బందిని నియమించడంతో పాటు వాహనదారులు తగిన జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుతాయని సూచిస్తున్నారు.

దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన ఒకరు అమీర్‌పేటలో పని చేస్తారు. బైక్‌పై వెళ్ళే దూరం సుమారు 15 కి.మీ ట్రాఫిక్ గణాంకాల ప్రకారం (20కి.మీ ప్రతి గంటకు) 45 నిమిషాల్లో చేరుకోవాలి. కానీ గమ్యస్థానం చేరేందుకు గంటన్నర పడుతోంది. దిల్‌సుఖ్‌నగర్ నుంచి బయలు దేరిన తరువాత ముసారాంబాగ్, చర్మాస్, నల్గొండ క్రాస్‌రోడ్, చాదర్‌ఘాట్ క్రాస్ రోడ్, ఉమెన్స్ కాలేజి, పుత్లీబౌలి, మొజంజాహి మార్కెట్, గాంధీభవన్, నాంపల్లి, పబ్లిక్ గార్డెన్, లక్డీకాపూల్, ఖైరతాబాద్, ఎర్రమంజిల్, పంజాగుట్ట, అమీర్‌పేట్ ఇలా సిగ్నల్స్ అన్నీ క్రాస్ చేయాల్సిందే. ప్రతి సిగ్నల్ వద్ద కనీసం 3 నిమిషాలు పడుతుంది. ట్రాఫిక్ అధికారుల లెక్కల ప్రకారం 45 నిమిషాలకు తోడు వెయిటింగ్ సమయం కూడా కలుపుకుంటే గంటకు 10 కిలోమీటర్లుగా మాత్రమే ప్రయాణించినట్లు అవుతుంది. కొన్ని సందర్భాల్లో మనం ఓ వైపు ఆగుతాం. ఎదురుగా ఉన్న బిల్డింగ్‌లోకి వెళ్ళాల్సి వస్తుంది. ట్రాఫిక్‌లో కిలోమీటర్ మేర ముందుకు ప్రయాణించి అక్కడ యూటర్న్ తీసుకొని మళ్ళీ కిలోమీటర్ వెనక్కి ప్రయాణం చేయాలి. దీనివల్ల సమయం, ఇంధనం వృధా. ఇలాంటి సమస్యను నివారించాలంటే కీలక ప్రాంతాల్లో రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ ఏర్పాటు చేయడంతో పాటు రోడ్లు క్రాస్ చేయడానికి సబ్‌వేలు, స్కైవేలు ఏర్పాటు చేస్తే కొంత మేలు. అయితే యూటర్న్‌ల వల్ల ప్రమాదాలు తగ్గాయని పోలీసులు చెబుతున్నారు.

### కొన్ని జంక్షన్‌లలో ఇలా..

నగరంలో 30కి పైగా సిగ్నల్స్ గంటల సమయాన్ని వృధా చేస్తున్నాయనడంలో అనుమానం లేదు. రేతిబౌలి, గాంధీభవన్, ఛాదర్‌ఘాట్, జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు, ఖైరతాబాద్, హిమాయత్‌నగర్, అంబర్‌పేట చేనెంబరు, ఫీవర్ ఆస్పత్రి, తార్నాక, హబ్సిగూడ, నాచారం, ఉప్పల్, సికింద్రాబాద్, నేరేడ్‌మెట్, ఎస్సార్‌నగర్, ఎర్రగడ్డ, శాలిబండా, చాంద్రాయణగుట్ట, సంతోష్‌నగర్, సైదాబాద్, బహదూర్‌పురా, సోమాజిగూడ, బేగంపేట, ఫ్యారడైజ్ లాంటి ఒక్కో జంక్షన్లలో ట్రాఫిక్ సమస్యలు ఉన్నారు. వీటి కారణంగా వాహనాల వేగం తగ్గిపోతుంది. అపోలో ఆసుపత్రి, ఫిలింనగర్ వైపు నుంచి జూబ్లీహిల్స్ వైపునకు వెళ్ళేందుకు పీవీఆర్ క్రాస్ రోడ్ వద్ద ఉన్న సిగ్నల్ వద్ద ప్రతి వాహదారుడు కనీసం 10 నిమిషాలు వేచి చూడాల్సిందే. బంజారాహిల్స్, టీఆర్ఎస్ భవన్ వరకు ట్రాఫిక్ జాం అవుతోంది. అటోమేటిక్ సిగ్నల్‌తో పాటు ట్రాఫిక్ సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారు. కానీ వాహనదారుల సమస్యను పరిష్కరించలేక పోతున్నారు. మెహదీపట్నం నుంచి టోలీచౌకీ, టోలీచౌకీ నుంచి మెహదీపట్నం వరకు వెళ్ళే వాహనదారుల సమస్యలు మరింత జటిలంగా ఉన్నాయి. మెహదీపట్నం నుంచి టోలీచౌకీ, టోలీచౌకీ నుంచి లంగర్‌హౌజ్ వైపు వెళ్ళే వారు సాయంత్రం 4 గంటల తరువాత రాత్రి 10 గంటల సమయంలో జంక్షన్ దాటాలంటే కనీసం పది నిమిషాలు పడుతుంది. ఆలివ్ ఆసుపత్రి వద్ద దుస్థితి మరింత దుర్భరంగా ఉంది. నానల్‌నగర్ నుంచి లంగర్‌హౌజ్, గుడిమల్కాపూర్ వైపు నుంచి నానల్‌నగర్ వైపు వెళ్ళే వాహనదారుల క్యూ ఎప్పుడు చూసినా కిలోమీటర్ వరకు ఉంటుంది. దాంతో ద్విచక్ర వాహనదారులు ఎక్కువగా రాంగ్‌సైడ్ యూటర్న్ తిరగడానికి సైతం అనాసక్తి చూపుతూ డివైడర్‌లను ఎక్కించి మరీ క్రాస్ చేస్తుండటం కనిపిస్తుంది. కూకట్‌పల్లి హౌజింగ్ బోర్డు నుంచి వచ్చేవారు కూకట్‌పల్లిలోని బాలాజీనగర్‌కు వెళ్ళాలంటే గతంలో ఆ కాలనీ ఎదురుగానే జంక్షన్ ఉండేది. మెట్రో కారిడార్ రావడం, ఇతర కారణాలతో జంక్షన్ మూసేసి సుమారు కిలోమీటర్ దూరంలో యూటర్న్ ఏర్పాటు చేశారు.

## అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలి : బండ్లగూడ మేయర్



బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని పిఅండ్‌టీ కాలనీలో జరుగుతున్న భూగర్భ డ్రైనేజి పనులు పరిశీలించిన మేయర్, కార్పోరేటర్లు

నార్సింగి, మార్చి 26 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని పిఅండ్‌టీ బి బ్లాక్‌లో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను ఆదివారం స్థానిక కార్పోరేటర్ క్యాతం పద్మావతి పాపయ్య యాదవ్‌తో కలిసి మేయర్ మహేందర్‌గౌడ్ పరిశీలించారు. కోటి రూపాయలతో చేపడుతున్న ఈ అభివృద్ధి పనులను వేగంగా, నాణ్యంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు మేయర్ సూచించారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ నాయకత్వంలో బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌ను అభివృద్ధిలో ఆదర్శంగా మారుస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా మౌళిక వసతులైన తాగునీరు, భూగర్భ డ్రైనేజి, వీధి దీపాలు, రోడ్లు, పార్కులు, స్మశాన వాటికలు, పార్కులు వంటి వాటికి తొలి ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. పాలకవర్గ సభ్యులు, అధికారుల సహకారంతోనే వేగంగా బండ్లగూడ కార్పోరేషన్‌ను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని పూర్తి చేస్తున్నామన్నారు. సమైక్య పాలనలో జనవరి నుంచే మంచినీటి కటకట ఏర్పడేదని, స్వరాష్ట్రం ఏర్పడిన తరువాత ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ చొరవతో ఇప్పుడు నడి వేసవిలో సైతం నీటి ఇబ్బందులు లేవన్నారు. జల మండలి అధికారులతో నిత్యం సమీక్షలు జరుపడంతో వారానికి రెండు, మూడు రోజులు కృష్ణా నీటిని పుష్కలంగా సరఫరా చేయడం జరుగుతుందని వివరించారు. నూతన ఓవర్‌హెడ్ ట్యాంక్‌లు, పైప్‌లైన్ పనులు కొనసాగుతున్నాయని, అవి పూర్తయితే నీటి సమస్య అన్నదే తలెత్తదన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు పాపయ్య యాదవ్, నదీం తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ పార్టీకి పార్టీ కార్యకర్తలే వెన్నుముకలాంటివారు : ఎల్.రమణ



సమావేశంలో మాట్లాడుతున్న రమణ

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 26, ప్రభాతవార్త : బిఆర్‌ఎస్ పార్టీకి కార్యకర్తలే మెన్నుముకలాంటి వారని పార్టీ బలోపేతానికి శక్తివంచనతో కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్సీ ఎల్.రమణ పేర్కొన్నారు. ముఖ్య మంత్రి కెసిఆర్, పురపాలకశాఖ మంత్రి, బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ ఆధ్వర్యంలో ఆదివారం అశోక్ గార్డెన్స్‌లో జరిగి న వివేకానందనగర్ డివిజన్ బిఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ ఎల్.రమణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బిఆర్‌ఎస్ పార్టీ చేసిన ఎన్నో ఉద్యమాలు పోరాటాల ఫలితం గా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని, సాధించుకున్న రాష్ట్రం లో రెండు సార్లు అధికారం చేపట్టి తెలంగాణ ప్రజలకు ఎన్నో సంక్షే మ పథకాలను ప్రవేశపెట్టి నేడు దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. అనంతరం గాంధీ మాట్లాడుతూ పరిపాలనా విషయంలో దేశానికే తెలంగాణ రాష్ట్రం దిక్సూచిగా మారిందని, నేడు యావత్ దేశం మొత్తం తెలంగాణ వైపు చూసే విధంగా ముఖ్యమంత్రి కెసిఆర్ పరిపాలనకు నిదర్శనమని అన్నారు. కోట్ల నిధులు వెచ్చించి శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసు కున్నామని అన్నారు. తప్పుడు కథనాలు సృష్టిం చే ప్రతిపక్ష పార్టీల నాయకుల దుశ్చర్యలను తిప్పికొట్టే బాధ్యత మనందరిపైన ఉందని అన్నా రు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి చేరేవిధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.

## జీరా పార్కును అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకువస్తా

**సొంత నిధులతో బాపన ఎల్లమ్మ దేవాలయం పనులను ప్రారంభించిన మంత్రి తలసాని**



జీరాలో బాపన ఎల్లమ్మ ఆలయ పునరుద్దరణ పూజలు నిర్వహిస్తున్న మంత్రి తలసాని

బేగంపేట మార్చి 26, ప్రభాతవార్త : జీరా కాం పౌండ్ ప్రజల సమస్యలు త్వరలోనే పరిష్కరిం చేం దుకు కృషి చేస్తా మని పశుసంవర్ధక, మత్స్య, పాడిపరిశ్రమల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆది వారం రాంగోపాల్‌పేట డివిజన్ జీరాలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ వ్యక్తిగత నిధులతో చేపట్టే శ్రీబాపన ఎల్లమ్మ దేవాలయం పునరుద్దరణ పనులను ప్రారంభించారు. వేద మంత్రాల మధ్య శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జీరా పార్కును కూడా త్వరలోనే అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు. పాత్‌వే, ఓపెన్‌జిమ్, ఆహ్లాదకరమైన వాతావర ణం తకల్పించే విధంగా మొక్కలను నాటడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా శిథిలావస్థలో ఉన్న కమ్యూనిటీ హాల్ ను తొలగించి నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి నివసిస్తున్న తమ ఇండ్ల రెగ్యులరైజేషన్ సమస్య పరిష్కారం కావడం లేదని, త్వరగా పరిష్కరించాలని, జీరా కాంపౌండ్‌కు చెందిన పలువురు మహిళలు మంత్రికి వివరించారు. జీరా కాంపౌండ్ స్థలం దేవాదాయ శాఖ పరిధిలో ఉందని, రెగ్యులరైజేషన్ చేసేందుకు కొన్ని అడ్డంకులు ఉన్నాయని, త్వరలోనే వాటిని అధిగమించి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని వివరించారు. అత్తెల్లి అరుణా శ్రీనివాస్‌గౌడ్, మల్లిఖార్జున్‌గౌడ్, జీరా బస్తీ వాసులు అభిషేక్, వినయ్, నర్సింగరావు, విట్టల్, వెంకటేష్ పాల్గొన్నారు.

## ఎఎన్‌ఎంలను తక్షణమే పర్మినెంట్ చేయాలి

**లేకపోతే 3న కమీషనర్ కార్యాలయం ఎదుట ధర్నా**



సమావేశంలో మాట్లాడుతున్న ఎం.నర్సింహా

సైఫాబాద్, మార్చి 26 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా యూరోపియన్ కాంట్రాక్ట్ (ఈసి) పేరుతో ఎఎన్‌ఎంల సర్వీస్‌లను క్రమబద్ధీకరించకుండా రాష్ట్ర ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తున్నదని ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ ఆరోపించారు. ఆదివారం సత్యనారా యణరెడ్డి భవన్‌లో యూరోపియన్ కాంట్రాక్ట్ ఎఎన్‌ఎంల రాష్ట్రస్థాయి సర్వసభ్య సమావేశంలో ఆయన ప్రసంగించారు. వారి సర్వీస్‌లను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 3వ తేదీన కమీషనర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2003, 2009 సంత్సరాల్లో సుమారు 700 మంది ఎఎన్‌ఎంలను కా ంట్రాక్ట్ పద్ధతిన అనాటి రాష్ట్ర ప్రభుత్వాలు రాత పరీక్ష, డిస్టిక్ సెలక్షన్ కమిటీల ద్వారా ఎంపిక చేసుకోవడం జరిగిందన్నారు. నాటి నుంచి నేటి వరకు వారు రాష్ట్ర ప్రభుత్వ ట్రెజరీ ద్వారా జీతాలు పొందుతున్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో యూరోపియన్ కాంట్రాక్ట్ ఎఎన్‌ఎంల యూనియన్ నాయకురాళ్ళు రాజ్యలక్ష్మి, హసీనా, కవిత, ధనలక్ష్మి, స్వాతి, రమాదేవి, అమృత, నిరంజనమ్మ, అనిత, నాగజ్యోతి, కౌశిక్, భాను తదితరులు పాల్గొన్నారు.

## 5ఏళ్ల బాలుడిపై వీధి కుక్కల దాడి

మెహిదీపట్నం, మార్చి 26, ప్రభాతవార్త : 5 సంవత్సరాల బాలుడిపై వీధి కుక్కలు దాడి చేసి గాయపరిచిన సంఘటన గోల్కొండ లక్ష్మీనగర్‌లో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. లక్ష్మీనగర్ బస్తీలో 5 సంవత్సరాల బాలుడు ఇంటి ముందు ఆడుకుంటున్న సమయంలో వీధి కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. బాలుడి కుడి చేయిపై తీవ్రంగా గాయాలు కావడంతో బాలుడు కేకలు వేశాడు. దీంతో అప్రమత్తమైన స్థానికులు వీధి కుక్కలను చెదరగొట్టి బాలుడిని కాపాడారు. తృటిలో ప్రాణాపాయం తప్పడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. స్థానిక ఆసుపత్రిలో బాలుడిని చేర్పించి చికిత్స అందిస్తున్నారు. లక్ష్మీనగర్ బస్తీలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందని జీహెచ్ఎంసీ అధికారులకు స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఎన్నికల్లో శంకర్‌గౌడ్ ప్యానెల్ విజయం



అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఎన్నికల్లో విజయం సాధించిన శంకర్‌గౌడ్ ప్యానెల్ సంబురాలు

హైదరాబాద్, మార్చి 26 ప్రభాతవార్త : అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఎన్నికల్లో వై.శంకర్‌గౌడ్ ప్యానెల్ విజయం సాధించింది. ఆదివారం అంబర్‌పేట మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఎన్నికల్లో శంకర్‌గౌడ్ 117 ఓట్ల మెజార్టీతో అధ్యక్షునిగా విజయం సాధించడంతో పాటు ఆయన ప్యానెల్ సభ్యులు అందరూ విజయం సాధించారు. మొత్తం 640 ఓట్లకు గాను 627 ఓట్లు పోల్ అయ్యాయి. ఇందులో అధ్యక్ష బరిలో ఉన్న శంకర్‌గౌడ్‌కు 305 ఓట్లు, శ్రీరాములు ముదిరాజ్‌కు 188, చింతల శ్రీనివాస్‌ముదిరాజ్‌కు 128 ఓట్లు వచ్చాయి. శంకర్‌గౌడ్ ప్యానెల్ నుంచి పోటీచేసిన ఉపాధ్యక్షునిగా రంగంపల్లి రాజు, ప్రధాన కార్యదర్శిగా బింది మల్లికార్జున్‌గౌడ్, సంయుక్త కార్యదర్శిగా చెంగలి సుధాకర్, కార్యనిర్వాహక కార్యదర్శిగా దోమకొండ కిషోర్, కోశాధికారిగా గడ్డం శ్రీధర్‌గౌడ్‌లు విజయం సాధించారు. అనంతరం నూతన కమిటీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించి మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు.

## సమాజ శ్రేయస్సు కోసం ప్రధాని మాటలు ఆచరిద్ధాం



మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వింటున్న మహాలక్ష్మీరామన్ గౌడ్

హైదరాబాద్, మార్చి 26 ప్రభాతవార్త: ప్రధాన మంత్రి నరేంద్రమోదీ మన్ కీ బాత్‌లో చెప్పిన విధంగా సమాజశ్రేయస్సు కోసం అందరం అచరించి పాటిద్దామని హిమాయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ చెప్పారు. ప్రతి నెల చివరి ఆదివారం ప్రధాని నిర్వహిస్తున్న మన్ కీ బాత్ కార్యక్రమం పరంపరలో భాగంగా బిజెపి హిమాయత్‌నగర్ డివిజన్ ఆధ్వర్యంలో షంషీర్‌బాగ్‌లో జరిగిన మన్ కీ బాత్ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిజెపిడివిజన్ అధ్యక్షుడు నర్సింగ్‌ముదిరాజ్, పి.ప్రసాద్, నర్సింగ్‌గౌడ్, మహేష్, జైస్వాల్, సుధాకర్, రఘురాంరెడ్డి, జైకే శ్రీను, శివ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ మీద ప్రధాని మోది కన్నుపడింది : మంత్రి మల్లారెడ్డి

నాచారం, మార్చి 26 ప్రభాతవార్త: ఎంతో అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ మీద ప్రధాని మోది కన్నుపడిందని అందుకే ఇడీ, సిబీఐ దాడులు చేయిస్తున్నారని ఎన్ని కుట్రలు చేసినా మరో సారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఘనవిజయం సాధిస్తారని మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి ఆద్వర్యంలో నాచారంలోని ఏఎన్‌ఆర్ గార్డెన్‌లో ఆదివారం నిర్వహించిన బిఆర్‌ఎస్ పార్టీ నాయకుల ఆత్మీయ సమ్మేళన సన్నాహక కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తల నుంచి మంచి స్పందన వచ్చింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి మల్లారెడ్డి, రాష్ట్ర రైతు సమితి అద్యక్షుడు ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు మనమందరం అండగా ఉంటూ ఐక్యమత్యంతో పార్టీని ముందుకు తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. నగరంలో ఎక్కడ చూసినా అభివృద్దే కనిపిస్తుందన్నారు. బీజేపీ నాయకులు టీఆర్ఎస్ ప్రభుత్వంపై సోషల్ మీడియాలో చేస్తున్న విషప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. బిజేపీ, కాంగ్రెస్ పార్టీలు రెండు దరిద్రం పార్టీలని ఆరోపించారు. అనంతరం ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు.

# ఎల్‌బినగర్‌లో బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం : ఎమ్మెల్యే



పార్టీలో చేరిన యువకులతో సుధీర్‌రెడ్డి, చింతల తదితరులు

హైదరాబాద్, మార్చి 26 ప్రభాతవార్త : రానున్న ఎన్నికలలో ఎల్‌బినగర్‌లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. వనస్థలిపురంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎల్‌బి నగర్ నియోజకవర్గంలో ఎక్కడా లేని విధంగా కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ఈ ప్రాంత ప్రజల సమస్యలను అర్థం చేసుకుని నియోజకవర్గాన్ని నగరంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి చేసామన్నారు. తాను పార్టీ మారిన తర్వాత పలువురు నాయకులు విమర్శలు చేసారని తానెందుకు పార్టీమారాల్సి వచ్చిందో నియోజకవర్గ ప్రజలకు వివరించానని తెలిపారు. కేవలం ప్రజలకిచ్చిన వాగ్దానాలను నెరవేర్చేందుకు బిఆర్ఎస్ పార్టీలో చేరానని, అనంతరం సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌ల సహకారంతో రిజిస్ట్రేషన్ల సమస్య, ఆస్తి పన్ను తగ్గింపు, గడ్డిఅన్నారంలో అధునాతన ఆసుపత్రి తదితర సమస్యలను తీర్చగలిగానన్నారు. ఎల్‌బి నగర్ సర్కిల్‌లో ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లు, సైకిల్ ట్రాకింగ్ తదితర అభివృద్ధి పనులు చేపట్టి ఎల్‌బినగర్ రూపురేఖలు మార్చిన ఘనత తనదేనన్నారు. పార్కుల అభివృద్ధి, అధునాతన గ్రేవ్ యార్డ్స్‌లతోపాటు ఆటోనగర్‌లో దేశంలో లేని విధంగా అధునాతన బస్ టెర్మినల్ నిర్మాణాన్ని త్వరలో చేపడుతున్నామన్నారు. ప్రతి పక్ష నాయకులు తాను చేసే అభివృద్ధిని ఓర్వలేక అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని, వారికి త్వరలో ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు. ఈ సందర్భంగా చింతల రవికుమార్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఇండస్ట్రీస్‌కార్పొరేషన్ ఛైర్మన్ అమరవాది లక్ష్మీనారాయణ, మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, కర్మన్ ఘాట్ ఆంజనేయస్వామి ఆలయ ఛైర్మన్ ఈశ్వరమ్మయాదవ్, సీనియార్ నాయకులు కుంట్లూరు వెంకటేష్‌గౌడ్, గజ్జల మధుసూదన్‌రెడ్డి లగ్గోని శ్రీధర్‌గౌడ్, గంగుల కృష్ణారెడ్డి, పి.వి.నర్సింహారావు, వేములయ్యగౌడ్, దూసరి మధుగౌడ్, కొలిశెట్టి సంజయ్‌కుమార్, చాపల శ్రీనివాస్‌యాదవ్, గాండ్ల ఆనంద్‌రాజ్, రాజునాయి, ఇలియాజ్, నవీద్, గడ్డం మల్లేష్ గౌడ్, మహిళాధ్యక్షురాలు లత ఆనంద్‌రాజ్, మమత తదితరులు పాల్గొన్నారు.

# భూ కబ్జాలకు బంగారు బాతుల మారిన జవహర్‌నగర్ స్థానిక ప్రజాప్రతినిధులే కబ్జాలకు పాల్పడడం శోచనీయం..



మల్కారంలో అక్రమంగా వెలుస్తున్న నిర్మాణం..

హైదరాబాద్, మార్చి 26 ప్రభాతవార్త : జవహర్‌నగర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ప్రభుత్వ స్థలాలను పదవులు అడ్డం పెట్టుకొని కబ్జాలకు పాల్పడుతూ కోట్లలో సంపాదిస్తున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రభుత్వ భూమి కనిపిస్తే చాలు అక్కడ లేఔట్ ప్రారంభించి అమాయకులైనవారి వద్దనుండి తక్కువ ధరకే అమ్ముతామని డబ్బులు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూ సిబ్బంది సైతం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. కబ్జాదారులు రెవెన్యూసిబ్బందితో ఒప్పందం కుదుర్చుకొని యథేశ్చగా నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని జవహర్‌నగర్‌లోని పలు ప్రజాసంఘాల నాయకులు,ప్రజలు పేర్కొంటున్నారు. అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారులకు సమాచారం ఉన్నప్పటికి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారులు బాధ్యత వహించకపోవడం శోచనీయం. వందల ఎకరాలు కబ్జాకు గురవుతున్న పట్టించుకునే అధికారులే కరువయ్యారని ప్రజలు వాపోతున్నారు.

**ప్రేక్షక పాత్ర వహిస్తున్న రెవెన్యూ అధికారులు..**

**జవహర్‌నగర్ ప్రాంతాన్ని శాసిస్తున్న చిరువ్యాపారి..** ప్రభుత్వ స్థలాలు, మిలటరీ అధికారులకు ఇచ్చిన స్థలాల కొనుగోలు పేరుతో కబ్జా చేస్తూ, లే ఔట్లు వేసి నేడు జవహర్‌నగర్ ప్రాంతంలో పెద్ద శక్తిగా ఎదిగిన చిరు వ్యాపారి. ఎంతోమంది ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి పెద్దమెత్తంలో సంపాదించిన వారు ఉన్నారు. అధికారంలో ఉన్న పార్టీకి కొమ్ములు కాస్తూ ప్రభుత్వం భూములపై కన్నేసి వారి వ్యాపారాన్ని మూడు పువ్వులు అరు కాయలుగా చేసుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ప్రభుత్వం భూములు కబ్జాలకు గురికాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు కోరుకుంటున్నారు.

**మౌళిక సదుపాయాలు అందించడంలో విఫలం..** జవహర్ నగర్ కార్పొరేషన్ పరిధిలో మౌళిక వసతులు కల్పించడంలో అటు ప్రజాప్రతినిధులు ఇటు అధికారులు విఫలమయ్యారని పేర్కొంటున్నారు. మంచినీరు, భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్లు, విద్యుత్, వీధి దీపాలు తదితర సమస్యలతో ఇప్పటికీ పలు కాలనీలో ఇబ్బంది పడుతున్నాయి. ప్రభుత్వ భూమిని కబ్జా చేసే పనిలో పెట్టేంత కొంత ఖర్చు తమ కాలనీల్లో పెడితే ఎంతో అభివృద్ధి చెందుతాయని ప్రజలు పేర్కొంటున్నారు.

# సుధీర్‌శర్మకు ఉగాది నంది పురస్కారం



సుధీర్‌శర్మకు పురస్కారం అందజేస్తున్న వేణుగోపాలచారి

ఎల్.బి.నగర్, మార్చి 26 ప్రభాతవార్త : శోభకృత్ ఉగాది నంది పురస్కారాన్ని మారుతి నగర్ లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు, ఫణిగిరి కాలనీ శ్రీ హనుమత్ ప్రత్యంగిరా దేవస్థానం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ గుండెపూడి శివ సుధీర్ శర్మకు ప్రధానం చేశారు. జ్యోతిష్య బ్రహ్మ నంది అవార్డును ఆదివారం కళానిలయం కళానిలయం సాంస్కృతిక సంఘ సేవ సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మాజీ ఎంపీ సముద్రాల వేణుగోపాల చారి చేతుల మీదుగా శివసుధీర్ శర్మకు అవార్డును ప్రధానం చేశారు. ఇండియన్ ఐకాన్‌లాంటి అవార్డులను కూడా అందుకున్న సుధీర్ శర్మకు నంది అవార్డు తన చేతుల మీదుగా అందజేయడం పట్ల వేణుగోపాలచారి సంతోషం వ్యక్తం చేశారు.కళానిలయం సాంస్కృతిక సంఘం సేవా సంస్థ నంది పురస్కారంతోపాటు జ్యోతిష్య బ్రహ్మ బిరుదుని కూడా ప్రదానం చేశారు. కార్యక్రమంలో దైవజ్ఞ శర్మ, కనగండ్ల శ్రీనివాస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# నన్ను పూడ్చడానికి స్థలం కేటాయించండి : గగన్‌కుమార్

హైదరాబాద్, మార్చి 26 ప్రభాతవార్త : నేను చనిపోతే నన్ను పూడ్చడానికి 2 గజాల స్థలాన్ని కేటాయించాలని జమ్మిగడ్డ స్మశాన వాటిక పరిరక్షణ సమితి కన్వీనర్ తాడూరి గగన్ కుమార్ పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని జమ్మిగడ్డలో గల స్మశానవాటిక స్థలం విషయమై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెమినీ గడ్డలో గల స్మశాన వాటిక ప్రభుత్వపరంగా రక్షణ కల్పించి ప్రహరీ గోడ తగిన వసతులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సంవత్సరాల తరబడి పోరాడుతున్న స్మశాన వాటిక పరిస్థితి మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను చనిపోతే పూడ్చడానికి రెండు గజాల స్థలాన్ని కేటాయించాలని మంత్రి కేటీఆర్, రాష్ట్ర గవర్నర్ చీఫ్ సెక్రటరీలకు రిజిస్టర్ పోస్టు ద్వారా వినతి పత్రాలు సమర్పించారు.

# దీక్షకు తరలిన కాంగ్రెస్ నాయకులు



దీక్ష నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

హైదరాబాద్, మార్చి 26 ప్రభాతవార్త : పార్లమెంట్ నుండి ఎంపి రాహుల్‌గాంధీని అనర్హుడిగా ప్రకటించడంపట్ల ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే పిలుపుమేరకు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టిన రిలే దీక్షా దివస్ కార్యక్రమానికి మలక్‌పేట నుండి టిపిసిసి ప్రధాన కార్యదర్శి బొల్లు కిషన్, జి.బాలకృష్ణయాదవ్, ఓల్డ్ మలక్‌పేట డివిజన్ అధ్యక్షుడు కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి, ఒబిసి సెల్ వైస్ ఛైర్మన్ చాకి రవికుమార్ తదితరులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నేత ఎంపి రాహుల్ గాంధీ లోక్ సభ సభ్యత్వాన్ని రద్దు చేయడం దారుణమని ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మదన్, గంట్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బడుగుల అభ్యున్నతికి టిడిపి రావాలి



ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న జోష్న

హైదరాబాద్, మార్చి 26 ప్రభాతవార్త : బడుగు బలహీన వర్గాల జీవితాలు బాగుపడాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని రాష్ట్ర అధికార ప్రతినిధి జోత్స్న పేర్కొన్నారు. ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో భాగంగా కాప్రా సర్కిల్ పరిధిలోని చర్లపల్లి డివిజన్లో జిల్లా టిడిపి సంయుక్త కార్యదర్శి రుద్రగోని రామచంద్రగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలతో పాటు బడుగులకు లబ్ధి చేకూరాడానికి తెలుగుదేశం పార్టీ చేపట్టిన సంక్షేమాలే కారణమన్నారు. కార్యక్రమంలో వట్టి కొండ శ్రీధర్, ప్రేమ్‌గౌడ్, సత్యంయాదవ్, నందన్‌గౌడ్, బాలకృష్ణ, కడియాల కుమార్, శ్రీనివాస్ శ్యామ్ నరసింహ, ఆటోగిరి శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 7 వాసవి క్లబ్బులు ప్రమాణ స్వీకారం, వి102ఎ 1 వ జిల్లా కేబినెట్ మీటింగ్

హైదరాబాద్, మార్చి 26 ప్రభాతవార్త : శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం కళ్యాణ మంటపం వనస్థలిపురంలో రీజియన్ 4 ఛైర్మన్ అత్తులూరి మల్లికార్జునరావు ఆధ్వర్యంలో 7 క్లబ్బులు ప్రమాణ స్వీకారం వైభవంగా జరిగింది. అనంతరం జిల్లా వి102ఎ మొదటి కాబినెట్ కూడా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి నూలి వెంకటరమణమూర్తి, ముస్త్యల శంకర్, గంపా నాగేశ్వర్‌రావు, గవర్నర్ భాస్కర్ గుప్త, విట్టా దూరయ్య, శ్రవణ్‌కుమార్, దొంతు పాండురంగయ్య, మర్యాల చంద్రమౌళిగుప్త, వాసవి క్లబ్ వనస్థలిపురం అధ్యక్షులు మద్ది శివ నాగేశ్వరరావు, వాసవి క్లబ్ వనిత అధ్యక్షురాలు లక్ష్మి ఆనంద్, వాసవి క్లబ్ వనిత ప్రశాంత్ నగర్ అధ్యక్షురాలు రమాదేవి , వాసవి క్లబ్ వాసవి విద్యా విభాగ్ అధ్యక్షులు విట్టా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# హెచ్ఎండిఎ ఆక్షన్ ప్లాట్స్ వెల్ఫేర్ అధ్యక్షునిగా పురుషోత్తం

హైదరాబాద్, మార్చి 26 ప్రభాతవార్త : తుర్కయంజాల్ మున్సిపాలిటీ తొర్రూరు హెచ్ఎండిఎ ఆక్షన్ ప్లాట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షునిగా కొండ్రు పురుషోత్తంను జనరల్ బాడీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ప్రధానకార్యదర్శిగా ఏ.అనిల్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా కే.కోటేష్, సుధీర్‌బాబు, సంయుక్త కార్యదర్శిగా జానకిరామ్, కార్యనిర్వహణ కార్యదర్శిగా ఎం.సుధీర్, కోశాధికారిగా రాకేష్, 16 మంది ఇతర కార్యవర్గ సభ్యులతో వెల్ఫేర్ అసోసియేషన్ పూర్తి కమిటీనీ ప్రకటించారు. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ నన్ను అధ్యక్షునిగా ఎన్నుకున్న కమిటీ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# డిజాస్టర్ నిధుల వినియోగంలో ప్రభుత్వ వైఫల్యం: హరిగౌడ్

హైదరాబాద్, మార్చి 26 ప్రభాతవార్త : డిజాస్టర్ నిధులను సద్వినియోగంచేసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని బిజెపి ఓబిసిమోర్చా రాష్ట్ర మీడియా ఇంఛార్జి లింగాల హరిగౌడ్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ వాటా కింద రూ.2,385 కోట్లు, ఎన్డీఆర్ఎఫ్ కింద రూ.873 కోట్ల డిజాస్టర్ నిధుల వెసులు బాటు ఉన్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం అకాల వర్షాలు, ఇతర కారణాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో వెనుకంజ వేయడంలోని ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు.

# కాంగ్రెస్‌లో బిఆర్ఎస్ నాయకులు



బిఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, మార్చి 26 ప్రభాతవార్త : పేద ప్రజలను మోసం చేస్తూ, ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి వలసలు పెరుగుతున్నాయని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. అదివారం మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని 136 నేరెడ్‌మెట్ డివిజన్‌లోని బిఆర్ఎస్ నాయకులు మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్ అధ్వర్యంలో రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు కల్లబొల్లి మాటలు చెపుతూ మోసం చేస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలను ఎండగట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఎన్నికల ముందు ఎన్నో వాగ్దానాలు చేసి గెలిచిన తర్వాత వాటిని విస్మరించడం కేవలం టిఆర్ఎస్ పార్టీ నాయకులకే సాధ్యమన్నారు. ప్రజల కోసం కష్టపడే నాయకులను గుర్తించని పార్టీ కేవలం టిఆర్ఎస్ పార్టీనే అని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్‌పార్టీకి తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ చాకో, సీనియర్ నాయకులు చంద్రశేఖర్,డోలి రమేష్, నిమ్మ అశోక్, సి.యల్ యాదగిరి, ఎస్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కాలనీవాసుల సహకారంతో అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం : కొప్పుల



పూర్తైన సీసీరోడ్లను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ నర్సింహారెడ్డి

హైదరాబాద్,మార్చి 26 ప్రభాతవార్త :కాలనీ అసోసియేషన్ ప్రతినిధులసహకారంతో కాలనీలలో అభివృద్ధిపనులను పూర్తి చేసి సమస్యలు లేకుండా చూస్తానని మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని వినాయక్‌నగర్‌కాలనీలో పూర్తయిన సీసీరోడ్లను ఆయన ఆదివారం కాలనీ ప్రతినిధులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న డ్రైనేజీ పనులతో పాటు సీసీరోడ్లు కూడా పూర్తయినట్లు వివరించారు. సీసీరోడ్లపై నీరు నిలువకుండా కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులు పూర్తి చేశారని కాలనీలోని మిగిలిన పనులను త్వరలోనే పూర్తిచేస్తామని కార్పొరేటర్ హామీనిచ్చారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు కళ్లెం శంకర్‌రెడ్డి, జెట్టమహేష్, దామోదర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, శర్మ, శ్రీనివాస్‌యాదవ్, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి నిరుపేదలకు వరం



లబ్దిదారులకు ఎల్ఓసి చెక్కును అందజేస్తున్న నాయకులు

హైదరాబాద్, మార్చి 26 ప్రభాతవార్త : మల్కాజ్‌గిరి డివిజన్ పరిధిలోని చాణిక్యపురిలో నివాసం ఉంటున్న విజయలక్ష్మికి నిమ్స్‌లో వైద్య ఖర్చుల నిమిత్తము 2 లక్షల రూపాయలు ఎల్ఓసిని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాలమేరకు ఆయన క్యాంపు కార్యాలయంలో వారి కూతురు శ్రీవాణికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం సహాయనిధి నిరుపేదలకు వరమన్నారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి జీఎన్‌వి సతీష్‌కుమార్, ఎమ్మెల్యే పిఎ మున్నాస్వామి, పార్థసారథి, కన్నా, సైదులూ, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంపై విస్తృత అవగాహన కల్పించాలి



తెలుగు సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ముఖ్యఅతిథులు

హైదరాబాద్, మార్చి 26 ప్రభాతవార్త : సమాచార హక్కు చట్టంపై విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్‌ముదిరాజ్ అన్నారు. సైదాబాద్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సమాచార హక్కు పరిరక్షణ సమితి కార్యాలయాన్ని ఆదివారం సమాచార హక్కు చట్టం మాజీ చీఫ్ కమీషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు, సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ ఛైర్మన్ బొమ్మర బోయిన కేశవులు, హైకోర్టు ప్రభుత్వ న్యాయవాది డి.ఎల్.పాండులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ బండ ప్రకాష్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సామాన్యుడికి పాశుపతాస్త్రంలాంటిదన్నారు. ప్రభుత్వనిధులు దుర్వినియోగం కాకుండా ఉండేందుకు సహ చట్టం ద్వారా సమాచారం తెలుసుకునే హక్కు ఉందన్నారు. సమాచార హక్కు చట్టం ఉభయ తెలుగు రాష్ట్రాల మాజీ చీఫ్ కమీషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాచారాన్ని దాచిపెట్టడం వల్ల ఎన్నో రకాల అనుమానాలు వస్తాయని, ప్రజలకు అందుబాటులో ఉంచితే అనుమానాలకు తావులేకుండా పారదర్శకంగా ఉంటుందని వివరించారు. ఎస్‌హెచ్‌పిఎస్ జాతీయ ఛైర్మన్ డాక్టర్ బొమ్మర బోయిన కేశవులు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సమాన్యుడి దరికి చేరినప్పుడే అనుకున్న లక్ష్యం నెరవేరుతుందన్నారు. త్వరలోనే తెలంగాణాలోని అన్ని జిల్లాల్లో సదస్సులు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఫ్రెండ్‌షిప్ మినిస్ట్రి సంస్థ బెస్ట్ నేషనల్ ఇండియన్ ఆర్టిఐ ఆక్టివిస్ట్ అవార్డుతో సత్కరించారు. తెల ంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఉషారాణికి తెలంగాణ రాష్ట్ర కన్వీనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. అనంతరం తెలుగు నూతన సంవత్సర క్యాలెండర్‌ను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గుండ్ల పల్లి శ్రీనివాస్, వెంకటలక్ష్మి, శ్రీనివాస్, సంధ్య, యాదగిరి, ఉమాకాంత్, సాద లక్ష్మి, విజయ్‌కుమార్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ సంక్షేమ పథకాలే బిఆర్ఎస్‌కు శ్రీరామరక్ష : మంత్రి



ఆత్మీయ సమ్మేళనంలో ప్రసంగిస్తున్న మంత్రి సబితారెడ్డి

హైదరాబాద్, మార్చి 26 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీకి శ్రీరామ రక్ష అని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్స్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె పార్టీ కార్పొరేటర్లు, నాయకులతో కలిసి బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీఅధ్యక్షుడు రామిడి రాంరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఆయన ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు వరమన్నారు. ఈ సంక్షేమ పథకాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేసి ప్రభుత్వానికి, పార్టీకి పేరు తీసుకురావాలని, రానున్న రోజుల్లో బిఆర్ఎస్ మరింత బలోపేతం అయ్యేలా కృషి చేయాలని ఆమె పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఆయాచితం శ్రీధర్, కార్పొరేటర్లు పెద్దబావి శోభఆనంద్‌రెడ్డి, భీమిడి స్వప్నజంగారెడ్డి, సూర్ణగంటి అర్జున్, పెద్దబావి శ్రీనివాస్‌రెడ్డి, లిక్కి మమతాకృష్ణారెడ్డి, ఏనుగు రాంరెడ్డి, కో-ఆప్షన్ సభ్యురాలు గుర్రం ప్రసన్న వెంకట్‌రెడ్డి, తెలంగాణ ఉద్యమ నాయకులు హన్మంత్‌రావు, పార్టీ నాయకులు పెద్దబావి ఆనంద్‌రెడ్డి, సంరెడ్డి వెంకట్‌రెడ్డి, చప్పిడి సంతోష్‌రెడ్డి, కుంచ నాగేందర్‌గౌడ్, గుర్రం సాయి కిరణ్‌రెడ్డి, పెద్దబావి మహేందర్‌రెడ్డి, పెద్దబావి సమరసింహారెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# సత్యాగ్రహ దీక్షలో మేయర్ పారిజాత



రేవంత్ దీక్షలో పాల్గొన్న మేయర్ పారిజాత, మౌనిక

హైదరాబాద్, మార్చి 26 ప్రభాతవార్త : జాతీయ కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీపై ఎంపిగా అనర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా సంకల్ప్ సత్యాగ్రహ దీక్షలు చేపట్టాలని ఎఐసిసి పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆదివారం నగరంలోని గాంధీభవన్‌లో తెలంగాణ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేపట్టిన దీక్షకు మహేశ్వరం నియోజకవర్గం నుండి పలువురు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు తరలివెళ్ళారు. బడంగ్‌పేట్ కార్పొరేషన్ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాతనర్సింహారెడ్డి పలువురితో కలిసి గాంధీ భవన్‌కు తరలివెళ్ళి అక్కడ జరిగిన దీక్షలో పాల్గొన్నారు.

# కుక్క కాటుకు గురైన చిన్నారికి మేయర్ పారిజాత పరామర్శ

హైదరాబాద్, మార్చి 26 ప్రభాతవార్త : బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని గుర్రంగూడలో శనివారం వీధి కుక్క దాడిలో గాయాలపాలైన చిన్నారి హేమంత్ కుటుంబాన్ని మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పరామర్శించారు. ఆదివారం గుర్రంగూడకు వెళ్ళిన ఆమె చిన్నారిని ఓదార్చి కుటుంబ సభ్యులకు వైద్య చికిత్సల నిమిత్తం కొంత ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గడ్డం లక్ష్మారెడ్డి, నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి, గొరిగె అయిలమ్మ, గడ్డం లింగారెడ్డి, వెంకటేష్‌గౌడ్, పెద్దబావి మౌనికా సుదర్శన్‌రెడ్డి, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై గాంధీనగర్ వాసులు బిఆర్ఎస్‌లో చేరిక

హైదరాబాద్, మార్చి 26 ప్రభాతవార్త : మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులైన బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 29వ డివిజన్ బడంగ్‌పేట్ గాంధీనగర్ చెందిన పలువురు నాయకులు, మహిళలు బిఆర్ఎస్‌లో చేరారు. మాజీ ఎంపిటిసి పెద్దబావి ఆనంద్‌రెడ్డి ఆధ్వర్యంలో దినేష్, మోహన్‌లాల్, యాదగిరిలతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు, స్థానిక యువకులు మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ గూటికి చేరారు. ఈ సందర్భంగా ఆమె వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పెద్దబావి శోభా ఆనంద్‌రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మీర్‌పేట్‌లలో మాలల ఆత్మగౌరవ భవనానికి స్థలం ఇవ్వాలని వినతి

హైదరాబాద్, మార్చి 26 ప్రభాతవార్త : మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన మాలలకు ఆత్మ గౌరవ భవనం కోసం స్థలం కేటాయించాలని ఆ సామాజిక వర్గానికి చెందిన పలువురు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డిని కోరారు. ఈ మేరకు రాజకీయాలకు అతీతంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు మంత్రిని కలిసి ఒక వినతి పత్రం సమర్పించారు. కార్పొరేటర్ గజ్జెల రాంచందర్, నాయకులు చెవ్వ శ్రవణ్, సూల ప్రభాకర్, సూల దర్శన్, ఎంగలి యాదగిరి, ఆవుల జనార్ధన్, రాజలింగం, జి.నర్సింగ్‌రావు, గొట్టె శ్రీనివాస్ తదితరులు మంత్రిని కలిసి కార్పొరేషన్ పరిధిలో సుమారు 16 వేల మందికి పైగా మాల కులస్తులు ఉన్నారని వివరించారు. ఈ నేపథ్యంలో మాలల ఆత్మగౌరవ భవనం నిర్మాణం కోసం 500 గజాల స్థలాన్ని కేటాయించాలని వారు కోరారు. అయితే తమ వినతికి మంత్రి సానుకూలంగా స్పందించాలని వారు తెలిపారు.

# మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ లీగల్ సెల్ కమిటీ నియామకం

హైదరాబాద్, మార్చి 26 ప్రభాతవార్త : మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ విభాగం అధ్యక్షునిగా బైరు జగన్మోహన్‌రెడ్డి నియమితులయ్యారు.ఆదివారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నియోజకవర్గానికి సంబంధించిన లీగల్ సెల్ కమిటీని ప్రకటించారు. ఈ మేరకు అధ్యక్షునిగా జగన్మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా కలారు అశోక్, ఆత్మకూర్ శ్రీనాథ్, ప్రధానకార్యదర్శి ఇడమోని శివకుమార్, సంయుక్త కార్యదర్శిగా పి.సంతోష్‌కుమార్, కోశాధికారిగా కోటగిరి నళిన, కార్యవర్గసభ్యులుగా ఉమా చంద్రశేఖర్, కె.నవీన్‌రెడ్డి, ఎ.పావని, గోల్కొండ మల్లేష్, కె.యోగేశ్‌లు నియమితులయ్యారు. వీరంతా మంత్రి చేతుల మీదుగా ఉత్వర్వులు అందుకొని కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీరామ నవమికి ప్రత్యేక ఏర్పాట్లు : వెంకన్నగౌడ్..

హైదరాబాద్,మార్చి 26 ప్రభాతవార్త :ఈ నెల 30వ తేదినా జరిగే శ్రీరామ నవమికి అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు శ్రీ సాయి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు మద్దెల వెంకన్నగౌడ్ పేర్కొన్నారు. వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగర్‌లో గత 25యేళ్ళ నుండి శ్రీరామ నవమి వేడుకలను సంక్షేమ సంఘం అధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 30 తేదీన శ్రీ సాయినగర్‌లోని అభయాంజనేయస్వామి అలయ ప్రాంగణంలో శ్రీరామ నవమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం శ్రీ సీతారాముల కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమంతో పాటు సాయంతంస్వామివార్ల ఊరేగింపు కార క్రమం ఉంటుందన్నారు. స్వామి వారి కళ్యాణానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. స్వామి వారి కళ్యాణంలో ప్రముఖులు, కాలనీ సలహాదారులు, సభ్యులు పాల్గొనడం జరుగుతుందన్నారు.

# పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి : డిప్యూటీ మేయర్



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న శ్రీలత శోభన్‌రెడ్డి

తార్నాక, మార్చి 26 ప్రభాతవార్త: సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో నూతనంగా చేపడుతున్న వివిధ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేయాలని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి పేర్కొన్నారు. లాలాపేట్‌లో కొత్తగా రూ.6కోట్ల వ్యయంతో నిర్మిసున్న స్విమ్మింగ్‌పూల్,రూ.6.99కోట్లతో నిర్మిస్తున్న మల్టిపర్పస్ హాల్‌నిర్మాణ పనులను బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డి, అధికారులతో కలిసి పరిశీలించారు. రానున్న మే నెలలోగా స్విమ్మింగి పూల్ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మూడు నెలల్లో మల్టి పర్పస్ హాల్‌ను కూడా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సునిల్ ముదిరాజ్, నాగేశ్వర్‌రావు గౌడ్, గుండెల్లి మధుకర్, వంజరి వెంకటేష్, జునైద్, కూరెల్లి నాగరాజు గౌడ్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని గోడ పత్రిక ఆవిష్కరణ



జనచైతన్య యాత్ర గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న నాయకులు

హైదరాబాద్, మార్చి 26 ప్రభాతవార్త : బిజెపి మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సంక్షేమం, మతసామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజికన్యాయం కోసం సిపిఐ(ఎం) అఖిలభారతకమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన జనచైతన్య యాత్ర వేలాదిమంది మోటార్ సైకిళ్ళతో ఈనెల 28న ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మంచాల, యాచారం, ఇబ్రహీంపట్నం మండలాలు తిరుగుతూ సాయంత్రం 5గంటల ప్రాంతంలో ఇబ్రహీంపట్నం మీదుగా తుర్కయంజాల్ పట్టణానికి యాత్ర చేరుకుంటుందని ఈ యాత్రకు పార్టీశ్రేణులు, ప్రజలు, ప్రజాస్వామికవాదులు, లౌకికవాదులు, మేధావులు భాగస్వాములు కావాలని కోరుతూ తుర్కయంజాల్ సిపిఎం ఆధ్వర్యంలో రాగన్నగూడలో గోడపత్రికను ఆవిష్కరించారు. మార్చి 29న హైదరాబాదులో వేలాది మందితో ఇందిరాపార్కు వద్ద జరిగే జన చైతన్య యాత్ర ముగింపు సభకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు తుర్కయంజాల్ మున్సిపల్ కన్వీనర్ డి.కిషన్, నాయకులు కొండిగారి శంకర్, బి శంకరయ్య, జె ఆశీర్వాదం, ఎం.సత్యనారాయణ, ఎంజె.ప్రకాష్‌కారత్, శివ ప్రసాద్,నాగయ్య, రాంబాబు, కృష్ణకుమార్, విజయ్‌కుమార్, పగిళ్ల మధు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# శివారు కాలనీవరకు మౌళిక సదుపాయాలు కల్పిస్తాం: కార్పొరేటర్



డ్రైనేజీ పనులపై చర్చిస్తున్న నవజీవన్‌రెడ్డి

హైదరాబాద్,మార్చి 26 ప్రభాతవార్త : తాగునీరు, డ్రైనేజీ పనులను పూర్తిచేసిన తరువాత సీసీరోడ్లను వేయిస్తామని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని దత్తాత్రేయ కాలనీలో కొనసాగుతున్న డ్రైనేజీ పనులను ఆయన ఆదివారం పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... డివిజన్‌లోని శివారు కాలనీలో సైతం అన్నిరకాల మౌళికసదుపాయాలను కల్పించి ప్రజలకు ఇబ్బందులు లేకుండాచూస్తానని తెలిపారు. కాలనీలో ప్రస్తుత పనులతో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం వచ్చిందని, త్వరలోనే సీసీరోడ్డును సైతం ఏర్పాటు చేస్తామని వివరించారు. డ్రైనేజీ పనులలో లెవెల్స్‌ను సరిచూసుకుని పనులను పూర్తిచేయాలని లేనిపక్షంలో ఏదేని సమస్య వచ్చినట్లయితే కాంట్రాక్టరుపై చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ప్రతినిధులు రమేష్, శోభన్, నాయకులు ఉగాది ఎల్లప్ప, అనూప్‌రెడ్డి పాల్గొన్నారు.

# మౌళిక సదుపాయాలు కల్పిస్తా : సునీల్



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సునీల్ తదితరులు

హైదరాబాద్,మార్చి 26 ప్రభాతవార్త :తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రామిరెడ్డి సహాయ సహకారాలతో 18వ వార్డులోని వశిష్ట ఎన్‌క్లేవ్ కాలనీలోని రోడ్డునెంబర్ 5లో నూతనంగా డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన చేపట్టారు.ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ 18వ వార్డులో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలని అధ్యక్షులు సత్యం, భాస్కర్, శ్రీధర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.